మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

ఓట్ల చోరీపై తొలిపోరు
వైయస్సార్ సీపీదే..

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అర్ధరాత్రి అసాధారణ ఓటింగ్ శాతం

పోలైన ఓట్లు, లెక్కింపు ఓట్ల మధ్య తేడాపై ఈసీని ఆది నుంచి నిలదీస్తున్న వైయస్సార్ సీపీ



2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల మాయాజాలం, ఇప్పుడు సర్ పేరుతో ఓట్ల తొలగింపుపై ఎలక్షన్ కమిషన్‌ను దేశంలోనే మొట్టమొదట ప్రశ్నించిందీ..వైయస్సార్ సీపీనే. ఏపీలో పోలింగ్ రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజాము 2 గంటల మధ్య రెండున్నర గంటల్లో అసాధారణ ఓటింగ్ శాతం.. ఈవీఎంల ట్యాంపరింగ్, వీవీ ప్యాట్ల దహనం, ఓట్ల తొలగింపు తదితర అవకతవకలపై ఈసీకి వైయస్సార్ సీపీ ఫిర్యాదులు, వినతిపత్రాలు ఇవ్వడంతో పాటు కోర్టుల్లో న్యాయ పోరాటం చేస్తోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా సర్ అక్రమాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో కాకోచ్ జనతాపార్టీ, ఇతర విపక్షాలు అందోళనలు చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల అక్రమాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి ప్రధాని మోదీని ప్రశ్నించిన రాహుల్ గాంధీ ఏనాడు అడ్డదారిలో సీఎం పీఠాన్ని చేజిక్కించుకున్న చంద్రబాబును మాత్రం ప్రశ్నించరు. వారిద్దరి మధ్య ఉన్న బలమైన హాట్ లైన్ బంధం వల్లే చంద్రబాబు పేరును రాహుల్ గాంధీ ఎత్తడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల మధ్య అంటే రెండున్నర గంటల్లో 17,19,482 ఓట్ల నమోదుపై అనుమానాలు

పోలింగ్ ముగిసిన 21 రోజుల తర్వాత కూడా కొన్ని ఈవీఎంల బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై వైయస్సార్ సీపీ అనుమానాలు

- ఈవీఎం, వీవీ ప్యాట్ల నంబర్లను పెరిపై చేయాలని డిమాండ్
- ఈవీఎం బ్యాటరీలు, వీవీ ప్యాట్ల దహనం తదితర అక్రమాలపై ఈసీకి ఫిర్యాదు
- పలుమార్లు ఎలక్షన్ కమిషన్ కు వైయస్సార్ సీపీ ఫిర్యాదులు, రిప్రజెంటేషన్లు
- కోర్టుల్లో పిటిషన్లు వేసి న్యాయపోరాటం
- ఆ రెండు గంటల్లో పోలింగ్ శాతం 68.04 నుంచి 80.66 శాతానికి ఎలా పెరిగిందో ఇప్పటికీ బదులివ్వని ఈసీ
- ఈవీఎం, వీవీ ప్యాట్లను సరిపోల్చకుండా మాక్ పోలింగ్ మాత్రమే చేస్తామంటూ తప్పించుకున్న ఈసీ
- ఇప్పుడు సర్ పై సీఈసీ రాజీనామా కోరుతూ కాకోచ్ జనతా పార్టీ, విపక్షాల అందోళనలు
- కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల అక్రమాలపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్లు
- ఏపీలో ఓటు చోరీపై, చంద్రబాబు అడ్డదారిలో గద్దెనెక్కడంపై ఎక్కడా ప్రస్తావించని రాహుల్ గాంధీ
- చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ బంధానికి ఇదే సాక్ష్యం

రాహుల్ - చంద్రబాబు హాట్ లైన్ బంధం

దేశంలోనే తొలిసారి ఓట్ల మాయాజాలంపై వైయస్సార్ సీపీ ఈసీని నిలదీయగా.. ఇప్పుడు సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ కాకోచ్ జనతాపార్టీ చేస్తున్న ఉద్యమం చేస్తోంది. ఈ క్రమంలో విపక్షాలు కూడా వారితో గొంతు కలిపాయి. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా వారికి మద్దతిస్తున్నారు. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పలు చోట్ల జరిగి ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్లు ఇచ్చారు. అప్పుడు కానీ.. ఇప్పుడు కానీ ఏపీలో ఓట్ల చోరీ గురించి మాత్రం ప్రస్తావించరు. మోదీని ప్రశ్నిస్తున్న రాహుల్..అదే మోడీ ఎన్ డీ ఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబును మాత్రం నిలదీయరు. ప్రజాబలం ఉన్న జగన్ స్థానంలో ఏమాత్రం ప్రజాబలం లేని చంద్రబాబు అడ్డదారిలో గద్దెనెక్కినా.. రాహుల్ ప్రశ్నించరు. వారి మధ్య ఉన్న హాట్ లైన్ బంధానికి ఇదే నిదర్శనం.

- మిగతా 2,3,4 పేజీల్లో..

